క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

సైదాపురం: మండలంలోని చీకవోలు సచివాలయం పరిధిలో బుధవారం మధ్యాహ్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ ఎం రవికుమార్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారన్నారు.

పూరిల్లు దగ్ధం



కాలుతున్న పూరిల్లు

ఓజిలి: మండలకేంద్రంలోని బీసీకాలనీలో గ్యాస్ సిలిండర్ పేలి, మంగళవారం పూరిల్లు దగ్ధమైంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. కాలనీకి చెందిన అనగాని బుజ్జయ్య ఇంటి బయట పనులు చేసుకుంటున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా పెద్దశబ్దంతో గ్యాస్ సిలిండర్ పేలింది. ఇంటి బయట పనిచేసుకుంటున్న బుజ్జయ్య కేకలు పెట్టడడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకునేలాగా పూరింట్లో మంటలు ఎగిసిపడ్డాయి. ఇంట్లోని సామగ్రి, బట్టలు, వస్తువులు కాలిపోయాయి. ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

వ్యాన్ బోల్తా.. నలుగురికి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న వ్యాన్

దొరవారిసత్రం: ఓమ్నీ వ్యాన్ టైర్లు పగిలిపోయి బోల్తా పడి, అందులో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడిన ఘటన నెలబల్లి సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చెన్నైకు చెందిన ఏడుగురు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కసుమూరు దర్గాలో మొక్కు తీర్చుకునేందుకు ఓమ్నీ వ్యాన్‌లో బయలుదేరారు. నెలబల్లి వద్దకు వచ్చే సరికి వ్యాన్ ముందు టైర్లు రెండూ పగిలిపోయాయి. దీంతో వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నాయుడుపేటకు తరలించినట్లు హెచ్‌సీ వెంకటేశ్వర్లు తెలిపారు.

కేజీబీవీ విద్యార్థులకు సత్కారం



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

దొరవారిసత్రం: కేజీబీవీ పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కింద ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులతోపాటు అన్ని తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంగళవారం ఓమెగా ప్రేయర్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీ చైర్మన్ గ్లోరీ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, పాఠశాల చైర్మన్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం రేపు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని ఏఎల్‌సీఎం ఆట స్థలం ఆవరణలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పరసారత్నం తెలిపారు. తిరుపతి అరవింద ఐ ఆస్పత్రి వారి సౌజన్యంతో కంటి వైద్యశిబిరం, స్విమ్స్ వైద్యులతో స్త్రీలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, వైద్యనిపుణల ఆధ్వర్యంలో గుండె, శ్వాసకోశ పరీక్షలు, మెదడు, వెన్నుముక, నరాలు, ఎముకులు కీళ్ల తదితర వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

మోటార్ల చోరీలు.. ఆందోళనలో రైతులు



ధ్వంసం చేసిన మోటారు

నాయుడుపేట టౌన్: మండలంలోని పలు గ్రామాల్లో తరచూ వ్యవసాయ విద్యుత్ మోటార్ల చోరీలు జరుగుతున్నాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా గత శుక్రవారం అర్ధరాత్రి మండలంలోని మూర్తిరెడ్డిపాళెంలో తాండ్ర సుబ్రహ్మణ్యం పొలంలో ఉన్న వ్యవసాయ విద్యుత్ మోటారును ధ్వంసం చేసి, అందులో రాగి వైరును చోరీ చేశారు. ఇతనొక్కడే కాదు, మండలంలోని పలువురు రైతులకు చెందిన మోటార్లు చోరీకి గురయ్యాయి. మోటార్ల చోరీల విషయమై పోలీసులకు ఫిర్యాదులు చేసినా, అవి బుట్ట దాఖలవుతున్నాయని బాధితులు వాపోతున్నారు. మోటార్ల చోరీలపై పోలీసులు నిఘా పెట్టి దొంగలను పట్టుకుని, రైతులను న్యాయం చేయాలని కోరుతున్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి

- గూడూరులో ఘనంగా స్వాతంత్య్ర దిన వేడుకలు
- జెండా ఎగుర వేసిన ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



గూడూరు రూరల్: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరురూరల్: స్వాతంత్య్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని, వారి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మాట్లాడుతూ స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఆర్డీఓ కిరణ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం గూడూరు డివిజన్‌లో విశేష సేవలందించిన వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ లీలారాణి, డీఎస్పీ ఈఓ శివప్రకాష్‌రెడ్డి ఏఎంసీ చైర్‌పర్సన్ ఓ యమునమ్మ, ఎంపీపీ గురవయ్య, బీ విజయకుమార్, వైస్ ఎంపీపీ ఇంద్రాణి, చిల్లకూరు జెడ్పీటీసీ ఎం శీనయ్య, వైఎస్సార్‌సీపీ గూడూరు మండల కన్వీనర్ ఎం విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గూడూరు పట్టణ, రూరల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టు ప్రాంగణంలో ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, రైల్వేస్టేషన్‌లో స్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లీలారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. హజరత్ సయ్యద్ హోషిం హుస్సేనీ దర్గా ఆవరణలో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కోటలో..

కోట: స్వాతంత్య్ర వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవానీ, ఎస్‌ఐ పుల్లారావు జాతీయజెండాను ఆవిష్కరించారు. కోట ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలలో వాకాడు జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ జెండా ఎగురవేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేశారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు మొబీన్, హిమబిందు, సురేష్, షంషుద్దీన్, కోట జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య పాల్గొన్నారు.



కోట: అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు



ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న గూడూరు ఏఓ రమేష్



గూడూరు రూరల్: మిఠాయిల పంపిణీ



గూడూరు రూరల్: కోర్టు ప్రాంగణంలో జెండాకు వందనం చేస్తున్న జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా



గూడూరు రూరల్: ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



గూడూరు రూరల్: హోషిం హుస్సేనీ దర్గాలో..

చిల్లకూరులో..

చిల్లకూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు టీ వెంకటరమణమ్మ, ఎం శీనయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ గోపాల్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఎంసీలో చైర్‌పర్సన్ ఓ యమునమ్మ జెండా ఎగురవేశారు. చింతవరంలోని ఓ స్కూల్ విద్యార్థులు 77 అంకెల రూపంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

చిట్టమూరులో..

చిల్లకూరు(చిట్టమూరు): చిట్టమూరు మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ బీవీ రమణయ్య, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ షాలెట్, వైద్యాధికారి పద్మావతి, ఎంఈఓ వెంకటకృష్ణయ్య, ఎస్‌ఐ గోపి, నాయకులు ఎస్ శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గిరిజన నృత్యం చేస్తున్న మినీ గురుకులం విద్యార్థినులు





చిల్లకూరు: చింతవరంలో విద్యార్థుల ప్రదర్శన, జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు..

ఓజిలి: విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణతో చక్కగా చదివితే ఉన్నతశిఖరాలకు చేరుకోవచ్చని హెచ్‌ఎం అనుసూయ అన్నారు. మండలంలోని చిలమానుచేను ఉన్నత పాఠశాలలో గున్నం సేవా ట్రస్టు నిర్వాహకులు రూ.10 లక్షలతో నిర్మించిన సైన్స్‌ల్యాబ్‌ను మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన సైన్స్‌ల్యాబ్, క్రీడా సామగ్రి ఉచితంగా అందించడం సంతోషకరమన్నారు. పాఠశాలలో చదువుతున్న 264 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనమన్నారు. అనంతరం ట్రస్టు నిర్వాహకులు గున్నంరెడ్డి మధుసూదన్‌రెడ్డి, రాధారెడ్డి, తేజశ్విన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. తరువాత విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వై ప్రసాద్‌రాజు, రఘురామరాజు, సర్పంచ్ సాయిరాం, నాయకులు బీ రవీందర్‌రెడ్డి, వెంకటసుబ్బరాజు, వెంకటరమణరాజు, వెంకటేశ్వర్‌రాజు, ఆదిరామయ్య, ఉపాధ్యాయులు జే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సైన్స్‌ల్యాబ్ ప్రారంభోత్సవంలో ఉపాధ్యాయులు

మొక్కలు నాటాలి

ఓజిలి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సర్పంచ్ గోవిందు సుధ అన్నారు. మండలంలోని పెదపరియలో నా భూమి–నాదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను విరివిగా నాటాలన్నారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు జీ పోలయ్య, కేవీ రమణయ్య, క్షేత్రసహాయకుడు పి శ్రీనివాసులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న సర్పంచ్ సుధ

ఉత్తమ సేవకు పురస్కారం







ఎమ్మెల్యే నుంచి పురస్కారం అందుకుంటున్న జగదీష్, పిచ్చయ్య నాయుడు, హౌసింగ్ ఏఈఈ రాజా (కుడి నుంచి ఎడమకు)

గూడూరురూరల్: స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఉత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఆర్డీఓ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా 13 మంది వైద్య సిబ్బంది సేవా పురస్కారాలు అందుకున్నారు. పురస్కారాలను అందుకున్న వారిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, కంటి వైద్యురాలు డాక్టర్ హెలెన్ స్టెల్లీ, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ పి.కీర్తికుమార్, డాక్టర్ సందీప్ శ్రీనివాస్, డాక్టర్ మధుసూదన, నర్సింగ్ సూపరింటెండెంట్ పి.విజయ, కౌన్సిలర్ రామాంజనేయులు, ఏఆర్‌టీ డీఈఓ నరేంద్ర, డేటా ఎంట్రీ ఆపరేటర్ కె.జగదీష్, టీబీసీటీసీ టెక్నీషియన్ దిలీప్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ కె.సాయి వినోద్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ వి.శంకరయ్యలు ఉన్నారు.

చిల్లకూరు ఉద్యోగులు..

చిల్లకూరు: ఉత్తమ సేవలు అందించిన ఎఫ్‌డీఓ రఘుబాబు, తిప్పగుంటపాళెం పీహెచ్‌సీ సీహెచ్‌ఓ రామానాయుడు, పోలీస్ కానిస్టేబుళ్లు రఫీ, నరేష్, చిల్లకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోదండరామయ్య, ట్రాన్స్‌కో ఏఈ మునిశేఖర్, వీఏఏ సువర్ణ, వరగలి బీసీ హాస్టల్ వార్డెన్ దిలీప్, ఎంఈఓ రఫూఫ్, వైద్యులు గీతామణి, అరాఫత్, స్టాఫ్‌నర్స్ రాజేశ్వరి, హార్టీకల్చర్ అసిస్టెంట్ నాగమణి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాజనేని పిచ్చయ్య నాయుడు, పసల చిరంజీవులు పురస్కారాలను అందుకున్నారు.

దక్కిలి అధికారులు..

దక్కిలి: గూడూరు ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో దక్కిలి హౌసింగ్ శాఖ ఏఈఈ రాజా, డీ వడ్డిపల్లె, కేబీపల్లె కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శిరిషా, వెలికల్లు వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీహరి, మాధవయ్యపాళెం డిజిటల్ అసిస్టెంట్ వెంకటకృష్ణ ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఆర్డీఓ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.

త్యాగమూర్తుల ఫలమే స్వాతంత్య్రం



వెంకటగిరిరూరల్: జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ



వెంకటగిరిరూరల్: మండల పరిషత్‌లో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ తనూజారెడ్డి

వెంకటగిరిరూరల్: ఎందరో త్యాగమూర్తులు పుణ్యఫలమే నేటి స్వాతంత్య్రం అని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆమె జెండా ఎగుర వేశారు. మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, వైస్ చైర్మన్ ఎస్‌బాలయ్య, సీ ఉమామహేశ్వరి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం, జంగాలపల్లెలో ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పట్టణంలోని వెలమపాళెంలో జి ఢిల్లీబాబు, ఏఎంసీలో ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్, ఎస్‌ఈబీ కార్యాలయంలో సెబ్ సీఐ నాగేశ్వరరావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పద్మావతి, కేవీకేలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి గోవిందరాజులు, ఏపీ మోడల్‌స్కూల్‌లో హెచ్‌ఎం తులసిజ్యోతి, వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌లో కమాండెంట్ పి ప్రకాష్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, కె వెంకటరత్నంరాజు, కామాక్షి, కార్యదర్శి ప్రసాద్, అడిషనల్ కమాండెంట్ అరుణ్‌బోస్ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు : మండలంలో ఎంపీపీ ప్రసన్న, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రసన్న, ఎంపీడీఓ అప్పాజీ, తహసీల్దార్ ప్రసాద్, ఎస్‌ఐ రంగనాథ్‌గౌడ్, సీఐ కోటేశ్వరరావు, ఆర్టీసీ డీఎం అనిల్‌కుమార్, రేంజర్ రవీంద్రబాబు, సర్పంచ్ జయమ్మ, ఎంఈఓ శ్రీనివాసులు, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్స్‌పల్ ఇందిర జెండా ఆవిష్కరించారు.

కలువాయిలో..

కలువాయి: మండలంలో జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, సర్పంచ్ డి.పెంచలమ్మ, తహసీల్దార్ జి.స్వర్ణ, ఎంపీడీఓ నారాయణ, విద్యాధికారులు బాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు జెండాకు వందనం చేశారు.

దక్కిలిలో..

దక్కిలి: మండలంలో ఎంపీపీ జీ రాజశేఖర్, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎస్‌ఐ నాగరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఎం నారాయణరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు వేణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరిరూరల్: 9వ బెటాలియన్‌లో..



రాపూరు ఎంపీడీఓ కార్యాలయంలో..



కలువాయి: రెవెన్యూ కార్యాలయం వద్ద..



దక్కిలి: మండల పరిషత్ కార్యాలయంలో..



సైదాపురం: మిఠాయిలు పంచుతున్న నేతలు

సైదాపురంలో ..

సైదాపురం : మండలంలో జరిగిన కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ భాస్కర్, జెడ్పీటీసీ సభ్యుడు పోలయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఓ పురుషోత్తం శివకుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్‌ఐ వాసు, పీఏసీఎస్ అధ్యక్షుడు జీ శివకుమార్, సర్పంచ్‌లు శారద, రమాదేవి జెండా ఆవిష్కరించారు. సీహెచ్‌ఓ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణయ్య, మాలకొండారెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు , సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి , వెంకటేశ్వర్లు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ శోభితం... శ్రీఆంజనేయం

గూడూరురూరల్: పట్టణంలోని సిరామిక్ ఫ్యాక్టరీ రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయస్వామికి స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మూడు రంగులతో అలంకరించారు. స్వాతంత్య్ర దినోత్సవం, మంగళవారాన్ని పురస్కరించుకుని సీతా,రామ,లక్ష్మణులకు త్రివర్ణ వస్త్ర అలంకరణ చేశారు. ఆంజనేయస్వామి వస్త్రాలు, తలపాగా, మూలవిరాట్టు వెనుక అశోక చక్రం రూపాన్ని ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.



త్రివర్ణ పతాక అలంకారంలో ఆంజనేయస్వామి

పేదరికం నిర్మూలనే ధ్యేయం



సూళ్లూరుపేట: ఆర్డీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. స్వాతంత్య్ర దిన వేడుకల్లో భాగంగా మంగళవారం సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రముని, ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సీ సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులు ఎం రామకృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఏ శ్రీధర్, నాగేశ్వరస్వామి ఆలయం చైర్మన్ స్వామిరెడ్డి, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ టీ ప్రసాద్, చెంగాళమ్మ ఆలయ పాలకమండలి సభ్యుడు కే సురేష్, పార్టీ నాయకులు ఏ సురేష్, జే వేణుయాదవ్, ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే సూళ్లూరుపేట పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కే రవికుమార్ జెండా ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్, శ్రీహరికోటలోని మెరైన్ పోలీస్‌స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు

రూరల్‌లో..

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర వేడుకలను నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీ ఓ కార్యాలయంలో ప్రమీలారాణి, ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ఏడీఏ అనిత జెండా ఎగురవేశారు.

దేశ సంస్కృతిని కాపాడాలి

నాయుడుపేట: దేశ సంస్కృతిని కాపాడుతూ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి సంయుక్త అన్నారు. నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఆమె జెండాను ఎగురవేసి, గౌరవ వందన చేశారు. న్యాయవాదులు కిషోర్, వీ పార్థసారధిరెడ్డి, ఎం సోమశేఖర్, హరనాథ్‌రెడ్డి, పీ చెంగయ్య, గంగాప్రసాద్, రమణయ్య, నారాయణ, చెంచుకృష్ణయ్య పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజేంద్ర, ఎమ్మార్సీలో ఎంఈఓలు కోమలాదేవి, మునిరత్నం, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గురవయ్య జాతీయ జెండా ఎగుర వేశారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 500 మార్కులు సాధించిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఒక్కొక్కరికి రూ.5 వేలు వంతున ఆరుగురికి రూ.30 వేలు అందజేశారు.

నాయుడుపేట పట్టణంలో..

నాయుడుపేటటౌన్: మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ కటకం దీపిక జెండా ఎగురు వేసి వందన సమర్పణ చేశారు. వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నేతలు పాల్గొన్నారు. పోలీస్ డివిజన్ కార్యాలయం వద్ద డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి, అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్ సీఐలు నరసింహరావు, వైవీ సోమయ్య జెండా ఎగుర వేశారు.

డీవీ సత్రంలో..

దొరవారిసత్రం: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో సీఐ సోమయ్య, ఏఓ రఘురామయ్య, ఏపీఓ పద్మావతి, ఏపీఓ విజయ్‌కుమార్, ఏఈ జగదీష్ పాల్గొన్నారు.

తడలో..

తడ: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ కే రఘురెడ్డి, ఎంపీడీఓ ఆమోసుబాబు, తహసీల్దార్ జయజయరావు, ఎస్‌ఐ జేపీ శ్రీనివాసరెడ్డి, అపాచీ పరిశ్రమ వీజీఎం గెవిన్ చాంగ్, వీజీఎం ముత్తు గోవిందస్వామి, షరీఫ్, పీఆర్వో మోహన్, భానురెడ్డి పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: ఎస్‌ఐ కృష్ణారెడ్డి, తహసీల్దార్ రామయ్య, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎంఈఓ శంకరయ్య, డాక్టర్ సుజాత, ఏపీఓ దయానంద్, ఏపీఎం మునిరాజా జెండా ఎగురవేశారు.



సూళ్లూరుపేట రూరల్: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ



నాయుడుపేట: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో..



నాయుడుపేటటౌన్: మున్సిపల్ కార్యాలయంలో..



నాయుడుపేటటౌన్: డీఎస్పీ కార్యాలయంలో..



డీవీ సత్రంలో.. సీఐ సోమయ్య



పెళ్లకూరులో..



మానసమాలలో..

కార్యక్రమాల్లో సర్పంచ్ కుదిరి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నెం ప్రిస్కిల్లా పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: మండలంలో ఎంపీపీ అరుణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు జీ రవీంద్రరాజు, తహసీల్దార్ శివరామసుబ్బయ్య, ఎస్‌ఐ ఆదిలక్ష్మి, కురుగొండ పీఏసీఎస్‌లో ఉచ్చూరు శోభారాణి, మాచవరంలో పీ మానికారెడ్డి జెండా ఎగురవేశారు.

నీటి సంప్ పనుల పరిశీలన



సంప్ కం పంపు హౌస్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేటటౌన్: మండలంలోని బిరదవాడ వద్ద ఉన్న టిడ్కో గృహసముదాం, జగనన్న కాలనీలకు నీటి సరఫరా చేసేందుకు రూ.5 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంప్ కం పంపు హౌస్ పనులను మంగళవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలకు తాగునీటిని అందించేందుకు స్వర్ణముఖి నదిలో బావులు ఏర్పాటు చేసి, పైపులైన్ ద్వారా నీటి సరఫరాకు యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసరావు, నాయకులు కే రాజారెడ్డి, కే మాధవరెడ్డి, ఓ కిషోర్ యాదవ్, పీ హరినాథ్‌రెడ్డి, ఎస్‌సీఆర్ తదితరులు ఉన్నారు.